చిన్న వయస్సు నుండే విలువలతో కూడిన విద్య అవసరం

విశాలాంధ్ర-పాయకరావుపేట : శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సందర్శించారు. శ్రీ ప్రకాష్ లో ఉన్న వివిధ విభాగాలను పరిశీలించి డైరీ వ్యర్థాల ద్వారా బయో గ్యాస్ ఉత్పత్తి, దానిని వినియోగిస్తున్న తీరును, ఇక్కడ విద్యార్థులచే జరుగుతున్న ప్రకృతి వ్యవసాయం, వ్యర్థాల నుండి సంపద ఏవిధంగా మార్చవచ్చునో ఆసక్తిగా తిలకించి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు చిన్న వయస్సు నుండే సమాజం పట్ల అవగాహన, బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని, మంచి విషయాలు నేర్చుకోవడం ద్వారా చక్కటి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రతీరోజు పత్రికా పఠనం చేయడం వలన ప్రపంచ పరిజ్ఞానం పొందవచ్చునని, దాని ద్వారా భవిష్యత్ పై ఒక అవగాహన కలుగుతుందని అన్నారు. కేవలం విద్యకు అవసరమైన పుస్తకాలు మాత్రమే కాక గొప్పవారి జీవిత చరిత్రలు చదవడం వారి నుంచి స్ఫూర్తి పొందవచ్చు అన్నారు. తోటి విద్యార్థులతో వివిధ అంశాలపై చర్చించడం ద్వారా నైపుణ్యం పెంపొందుతుందని తెలిపారు. అనంతరం శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ ఆయనను జ్ఞాపికతో సత్కరించారు. ..

శత సంవత్సరాలు సందర్భంగా పతాక ఆవిష్కరణ

విశాలాంధ్ర-గొలుగొండ: గొలుగొండ మండలం పాత కృష్ణదేవిపేట గ్రామంలో సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈనెల 26న ఆవిర్భవించిన రోజు సందర్భంగా అన్ని శాఖలలో పార్టీ జెండా ఆవిష్కరించాలని మండల సమితి సమావేశంలో పార్టీ నిర్ణయాలు మేరకు సిపిఐ సీనియర్ నాయకులు గల్లా సన్యాసిరావు పతాకవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడి ఎన్నో ఉద్యమ బాటలో ప్రాణ త్యాగాలు చేసిన పార్టీ ఎంతో చరిత్ర సిద్ధాంతం కలిగిన పార్టీని ప్రజలోకి తీసుకెళ్ళి ప్రజాసమస్యలు పై నిరంతరం పనిచేసేవారే కమ్యూనిస్టులు అని ప్రజా సమస్యలు ఎదుర్కోవాలంటే ప్రశ్నించే గొంతికై రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మేకా భాస్కరరావు, శాఖ కార్యదర్శి సాపిరెడ్డి బాబ్జి, పీ.అప్పారావు, రాజుబాబు, నాగరాజు,శ్రీను,సుబ్బారావు, రాజబాబు, సురేష్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి దుస్తులు పంపిణి

విశాలాంధ్ర-రావికమతం: మాజీ సిఎమ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం మండలం లో రావికమతం, కొత్తకోట, దొండపూడి, టి. అర్జాపురం, కొత్త పట్నం తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. రావికమతంలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి,జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. జగన్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో పేదలకు దుస్తులు పంపిణి చేసారు. అలాగే కొత్తకోట పంచాయతీ కార్యాలయం లో జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి పంచారు.ఈ కార్యక్రమం లో మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కంచిపాటి జగ్గారావు, ముక్కా మహాలక్ష్మి నాయుడు, ఎంపీపీ పైల రాజు, వైస్ ఎం పి పి ఎం భవాని ప్రసాద్, దంట్ల వెంకట రమణ,కొత్తకోట ఉప సర్పంచ్ పందల దేవ, గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్ముడు దొరబా బు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు..

జిల్లా ఐటీ విభాగం ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ

విశాలాంధ్ర-నాతవరం: వైసీపి అనకాపల్లి జిల్లా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉపాధ్యక్షుడిగా నాతవరం గ్రామానికి చెందిన చింత కాయల సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో బాధ్యతా యుతమైన పదవిలో నియమించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, నాకు అప్పగించిన పదవిని బాధ్యతతో నిర్వహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు సత్యనారాయణ ను అభినందించడం జరిగింది.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని మొగలిపురం గ్రామంలో రాష్ట్ర కార్యదర్శి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గండి రవికుమార్ ఆయన నివాసంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గండి రవికుమార్ ఆధ్వర్యంలో మహిళలు చే కేక్ కట్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ జన్మదినం సందర్భంగా గ్రామ సేవకులకు , పేద ప్రజలకు క్రిస్టమస్ , సంక్రాంతి కానుకగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు అలాగే మల్లునాయుడు చెరువు గట్టు పై ఆయన కొబ్బరి సపోట మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరపరపు వాసు, సబ్బవరం మండలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యర్ల నాయుడు, వార్డ్ మెంబర్లు గోతిరెడ్డి వెంకటలక్ష్మీ, గురి నాగమణి, బైలపూడి బంగారయ్య, బోకం లక్ష్మి , పైల దేముడు సిరపరపు కుమార్ పాల్గొన్నారు.

నక్కపల్లిలో జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-నక్కపల్లి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మో హన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో వృద్ధులకు 100 దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో జగన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అడ్డరోడ్డులోని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు తన క్యాంప కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గుడివాడ, వమ్మ వరం , బంగారమ్మపాలెం ఎస్ .రాయవరం తదితర గ్రామాల్లో కేకులు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ .ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, మండల వైసిపి అధ్యక్షుడు మధువర్మ వైసిపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వియ్యపు వరహాలు , నియోజవర్గ వైసిపి యువజన అధ్యక్షుడు పోచిన నరేష్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి చొప్ప రాజు, వైసిపి సీనియర్ నాయకులు అద్దె పల్లి నూకి నాయుడు ,వెదుర్ల బంగారి, శ్రీపతి రాజు, మైలపల్లి రాజారావు, వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పాయకరావుపేట : వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పాయకరావుపేటలో ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పాయకరావు పేటలో జరిగిన వేడుకల్లో వైసిపి నియోజకవర్గ కన్వీనర్ కంబాల జోగులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి ఆనందో త్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంక సూర్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు గెద్దమూరి శ్రీనివాసరావు, ధనిశెట్టి బాబూరావు, కె. సుందరలత, పార్టీ పట్టణ అధ్యక్షులు ధనిశెట్టి సత్య మహేష్, చోడిపిల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ కొంతం నరేష్, సర్పంచులు పన్నీరు పాపారావు, కోడా కోటేశ్వరరావు, మేడిశెట్టి రామ గోవింద్, వంగలపూడి రామారావు, చేపల తాతాజీ, నీలాపు బాలకృష్ణారెడ్డి, నీలాపు మహేష్ రెడ్డి, యగదాసు శేఖర్, యజ్జల సత్యనారాయణ, నీలాపు చిరంజీవి రెడ్డి, గుజ్జు గోవింద్ రెడ్డి, బోడపాటి గోవింద్, పల్లెల కృష్ణ అర్జున్, పేపకాయల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అక్రమాలకు కొమ్ముకాస్తున్న అధికారులు

- నకిలీ పత్రాలతో ఐదెకరాల ప్రభుత్వ స్థలం అక్రమణ
- నేడు అదే స్థలంలో ఉన్న 20 లక్షలు విలువచేసే యూకలిప్టస్ తోట కోత, తరలింపు
- సిపిఐ ఘాటు విమర్శ

విశాలాంధ్ర-అనకాపల్లి: కంచె చేను మేస్తే.. ఆదర్శంగా ఉండవలసిన వారే అడ్డగోలుగా వ్యవహరిస్తే పరిణామాలు ఏ స్థాయికి దిగజారి పోతాయో చెప్పడానికి జిల్లాలో జరుగుతున్న అనేక పరిణామాలు ఉదాహరణగా నిలుస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక ఐఏఎస్ అధికారి ప్రజా ప్రతినిధులను "వరుసలు పెట్టి" పిలవడం, వారితో ఫోటోలు ఫోజులు ఇవ్వడంతో జిల్లా పరిపాలన గాడి తప్పిందని జిల్లాలో ఎక్కడ చూసినా భూకబ్జాలు, అవినీతి పెచ్చి మీరిపోయిందని దొరబాబు ఆందోళన వ్యక్తం చేశారు.కలెక్టర్ బంగ్లాకు అతి సమీపంలో కోడూరుబిసర్వే నెంబరు 45 లో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఆ భూమికి ఒక మాజీ ఎమ్మెల్యే సహకారంతో దొంగ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూ సేకరణలో రెండుసార్లు కొట్లాది రూపాయలు పరిహారం పొందారని ఆరోపించారు. జిల్లా అధికారులు కూడా అది ప్రభుత్వాన్ని దేనిని దాంట్లోకి ఎవరు వెళ్లకుండా సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిసిందని తెలిపారు. అయితే కొద్దిరోజుల క్రితం కూటమి నాయకుడు ఆ తోటలోకి ప్రవేశించి 20 లక్షలు విలువైన యూకలిప్టాస్ తోటను కోత కుయించి తరలించిపోయారని ఆరోపించారు. ఇదే విషయంపై పత్రికల్లో కథనాలు వచ్చిన, ఫిర్యాదులు వచ్చిన అధికారులు స్పందించక పోవడం దారుణం అన్నారు. అధికారులు తక్షణమే చెట్లను నరికి తరలించకపోయిన కూటమి నాయకుడిపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయించాలని దొరబాబు డిమాండ్ చేశారు. తోటను పరిశీలించిన వారిలో గొర్లి దేవుడి బాబు, జి. పనింద్ర, కోరుబిల్లి శంకరరావు, పరమేశ్వరరావు, డొక్కరి హరీష్ ఉన్నారు.

రెండు చుక్కలు - జీవితాంతం రక్షణ : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర -నర్సీపట్నం: భవిష్యత్ తరాల ఆరోగ్య రక్ష కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ విని యోగించుకోవాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సీపట్నం ఎన్టీఆర్ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్పీకర్ ప్రారంభించగా, వారి సతీమణి, కౌన్సిలర్ పద్మావతి గారు చిన్నారులకు స్వయంగా చుక్కలు వేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 28,467 మంది (5 ఏళ్ల లోపు) చిన్నారులకు చుక్కలు వేయ డమే లక్ష్యమని తెలిపారు. ?పోలియో చుక్కలు వందశాతం సురక్షితమని, ఎటువంటి అపోహలు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు. పనులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా, "రెండు చుక్కలు - జీవితాంతం రక్షణ" అని గుర్తించి, దగ్గర్లోని కేంద్రాలకు వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే అందరి లక్ష్యం కావాలి

రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ రంగనాయకులు

విశాలాంధ్ర-రాంబిల్లి : పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ లక్ష్యానికి సహకరించాలని రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు అన్నారు. ఆదివారం రాంబిల్లి మండలం హరిపురం గ్రామం లో పల్స్‌పోలియో కార్యక్రమం లో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఐదు సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సోమ మంగళవారాలలో ఇంటింటికి వచ్చే వైద్య అంగన్వాడీ సిబ్బందితో సమన్వయం చేసుకొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. నియోజకవర్గంలో 100 శాతం పల్స్ పోలియో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వైద్య, అంగన్వాడి, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

రెండు చుక్కలు.... పిల్లలకు రక్షణ..

విశాలాంధ్ర-నాతవరం: ఆదివారం నాతవరం మండలంలో పల్స్ కార్య క్రమం విజయవంతంగా ముగి యడం జరిగింది. మండల కేంద్రం లో ఎంపీడీవో సత్య శ్రీనివాస్, పిహెచ్ వైద్యులు డాక్టర్ నాగభూ షణం, డాక్టర్ ప్రసన్నకుమార్ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. 0- 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిని డాక్టర్లు తెలియజేయడం జరిగింది.

వాణిజ్య సముదాయాల అద్దె వసూళ్లలో అవకతవకలు

మూడేళ్లకు వేలంపాటలు నిర్వహించాల్సి వున్నా..

ఆ దిశగా చర్యలు శూన్యం

విశాలాంధ్ర-రావికమతం: రావికమతం మండలం మేజరు పంచాయితీ కొత్తకోటలో మండల పరిషత్‌కు చెందిన వాణిజ్య సముదాయం షాపులు వేలం, దుకాణాలు కేటాయింపు, అద్దెల వసూళ్ల ప్రక్రియ అవినీతిమయంగా మారింది. గత కొన్నేళ్లు కిందట వేలంలో దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు అద్దెలు సక్రమంగా చెల్లించడం లేదనే ఆరోపణలు గత కొంత కాలంగా వినిపిస్తున్నాయి. పాత అద్దె బకాయిలు వసూలు కాక పోగా కొత్త వారికి అవకాశం ఇవ్వకుండా ఏళ్ల తరబడి పాత వారే తిష్ట వేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అద్దె బకాయిలు చెల్లించని వ్యాపారులే తిరిగి బినామీ పేర్లతో అధికారుల సహకారంతో దుకాణాలు దక్కించుకుం టున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ప్రతి మూడేళ్లకు వేలం పాటలు నిర్వ హించాల్సిన సంబంధిత అధికారులు ఆ దశగా చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కొత్తకోట బిఎన్ రోడ్డుకు అనుకోని ప్రైవేటు దుకాణాలు అద్దె రూ.5వేల నుంచి రూ.15వేల వరకూ వసూలు చేస్తున్నారు. మండల పరిషత్ దుకాణాలకు మాత్రం నామమాత్రపు అద్దె ఇవ్వకపోవడం పై పలు సందే హాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతీ మూడేళ్లకు ఓసారి దుకాణాలను వేలం నిర్వహించా ల్సి ఉన్నా గడచిన కొంతకాలంగా ఆ ఊసే లేదు. ఈ విషయం గత ఎంపీడీవో స్వయంగా వెల్లడించారు. దుకాణాల కేటాయింపునకు పలు నిబంధనలన్నాయి. దీనికి విరుద్ధంగా, అవకతవకలు జరుగుతున్నా దానిపై విచారణ చేపట్టిన ఆనవాళ్లు లేవు. ఈ దుకాణాల అవినీతి పై చర్యలు తీసుకోవాలంటూ కొత్తకోట ఎంపీటీసీ సభ్యుడు పూడి దేవ జిల్లా కలె క్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో సీతారామస్వామి గత నెలలో అద్దె దుకాణాలను పరిశీలించారు. గత కొన్నేళ్లుగా వేలం పాట నిర్వహణ జరగలేదని ధ్రువీకరించారు..

పేరుకుపోయిన అద్దె బకాయిలు.....

కొత్తకోటలో మండల పరిషత్ కు చెందిన 16 వరకు దుకాణాలు ఉన్నాయి. మండల పరిషత్ దుకాణాలకు మాత్రం రూ.400 నుంచి రూ.1000 వరకు నామమాత్రపు అద్దె చెల్లిస్తున్నారు. ఒక్కో షాపు నుంచి వేలల్లో అద్దె బకాయిలు ఉన్నాయి. రాజకీయ పలుకుబడితో, బినామీ పేర్లతో అదే షాపుల్లో కొనసాగు తూ వస్తున్నారు. కొందరైతే ఎంచక్కా ఇతరులకు అద్దెలకు ఇచ్చుకుంటున్నారు. వేలం నిర్వహించినప్పుడు పాటదారుల పేర్లు మాత్రమే మారతాయి. వ్యాపారులు మాత్రం పాతవారే కొనసాగుతుంటారు. కొత్తవారికి అవకాశం ఉండటం లేదు, మండల పరిషత్ కు ఆదాయం పెరగడం లేదు.

సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కోన తాతారావు

విశాలాంధ్ర-చోడవరం : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్) ఉద్యోగుల అపరిష్కృ తంగా ఉన్న సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని ... జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కోన తాతారావు హామీ ఇచ్చారు. మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన అనకాపల్లి జిల్లా పిఏసిఎస్ ఉద్యోగులు యూనియన్ మహాజన సభ, సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు విశాఖపట్నం చైర్మన్ కోన తాతారావు హాజరయ్యారు. ఈ సమావేశంలో చైర్మన్ తాతారావు మాట్లాడుతూ సహకార ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, జీవో నెంబర్ 36 అమలు, సహకార ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ పరిమితి మూడు లక్షల వరకు చేస్తానని తెలిపారు. 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులను పర్మనెంట్ చేయుటకు, పదవి విరమణ వయసు 62 సంవత్సరాలు అమలు గురించి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. సహకార ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా పిఏసిఎస్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు బొడ్డేటి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జి. రమణ, ఉపాధ్యక్షులు గొంతెన అప్పారావు, లోవరాజు, బోర ఈశ్వరరావు, లక్ష్మణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు నాగభూషణం, స్వామి, జగన్, ... జిల్లాలో ఉన్న 250 మంది సహకార సంఘాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ..

పెద్దేరు ద్వారా 382 క్యూసెక్కుల నీరు విడుదల

విశాలాంధ్ర- వి.మాడుగుల: మాడుగుల మండలం పెద్దేరు జలాశయం నుండి గురువారం 382 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జలాశయం నీటిమట్టం 137 మీటర్లకు గాను గురువారం నాటికి 136.40 మీటర్లకు చేరుకుంది. జలాశయంలోకి 31 క్యూసెక్కుల నీరు చేరడంతో స్పిల్వే ద్వారా నీటిని విడుదల చేసినట్లు పెద్దేరు ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.

బస్సు ప్రమాదంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మృతి

విశాలాంధ్ర -పాయకరావుపేట: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన ప్రమాదంలో మండలంలోని ఎస్.నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయ ురాలుగా పనిచేస్తున్న ఎం. ఝాన్సీ మృతి చెందారు. శనివారం విధులు నిర్వహించుకుని అనకాపల్లి వెళ్లేందుకు పాయకరావుపేట ఆర్టీసీ బస్సు స్టాండ్ లో బస్సు ఎక్కుతుండగా డ్రైవర్ నిర్లక్ష్యానికి ఝాన్సీ కాలు ఫుట్ పాత్ లో ఇరుక్కుపోయి కింద పడిపోయింది. తీవ్ర గాయాల పాలైన ఝాన్సీని తోటి ఉపాధ్యాయులు చికిత్స నిమిత్తం తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం విశాఖ ప్రైవేట్ హాస్పిటల్లో జాయిన్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ..

98 శాతం పల్స్ పోలియో

విశాలాంధ్ర -యస్.రాయవరం: మండలంలోని సర్వసిద్ధి పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి లో పల్స్‌పోలియో చుక్కలు కార్య క్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి వైద్య సిబ్బంది ఆయా కేంద్రాలలో పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. వైద్య అధికారులు డాక్టర్ వసంతి, రాజేశ్వరి ,హైమావతి, లు పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి సూచన చేశారు మండలంలోని 98 శాతం మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు .గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీ నాయకులు పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భూపతి అప్పారావు, దూళి శ్రీనుబాబు ,కర్రి సత్యనారాయణ ,ఎంపిటిసి బైపా శ్రీనివాసురావు ,టిడిపి నాయకులు ఎస్ .వెంకట్రాజు, శీనివాసరావు, కోడ లోవరాజు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మునగపాక: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బొడ్డేడ ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ప్రభుత్వ విప్,యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ,అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త,అరకు పార్లమెంట్ పరిశీలకులు,బొడ్డేడ ప్రసాద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునగపాక మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు,జడ్పీటీసీ సోము సత్యనారాయణ,సర్పంచులు బొడ్డేడ శ్రీనివాసరావు,భీశెట్టి గంగ అప్పలనాయుడు, సుందరపు తాతాజీ,దిమ్మల అప్పారావు,వైసీపీ నాయకులు నరాలశెట్టి సూర్యనారాయణ,ఆడారి కాశీబాబు, దాసరి అప్పారావు,మొల్లేటి వినోద్,రాజాన బుజ్జిబాబు, పెతకంశెట్టి రామజోగి నాయుడు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అలాగే సోమవారం మంగళవారం కూడా మిగిలిపోయిన పిల్లలకు గృహాల వద్ద పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. పలుగురు ప్రజాప్రతినిధులు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి : మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి

విశాలాంధ్ర-సబ్బవరం: ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు. ఆదివారం మండలంలోని మొగలిపురం గ్రామంలో ఆయన చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో బారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. అలాగే రావులమ్మపాలెం గ్రామంలో సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అలాగే మొగిలిపురం గ్రామంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అలాగే గొర్లవానిపాలెం అంగన్వాడి కేంద్రంలో జనసేన వీర మహిళ బంతికొళ్ళ పద్మ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అలాగే బాటజంగాలపాలెం గ్రామంలో సర్పంచ్ పడాల వెంకటరమణ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆరోగ్య వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

నాతవరంలో వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-నాతవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నాతవరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు, గ్రామ సర్పంచ్ గొలగాని రాణి, ఉపసర్పంచ్ కరక రాజు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శెట్టి లచ్చబాబు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి పంచాయతీ శివారు ఒమ్మివానిపాలెం గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు పళ్ళ రమణ ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సత్యవరంలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పాయకరావుపేట: వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సత్యవరం గ్రామంలో వైసిపి నాయకులు పాలపర్తి సతీష్ ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ కన్వీనర్ కంబాల జోగులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు కేక్ కట్ చేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గెద్దమూరి శ్రీనివాసరావు, ధనిశెట్టి బాబూరావు, ఎంపీటీసీలు కొంతం నరేష్, తమర్సి సత్యనారాయణ, సర్పంచ్ సఖిలేటి రాము, ఎగదాసు శేఖర్, తమర్సి గంగారావు, కృష్ణ పాల్గొన్నారు.

స్పీకర్ ని కలిసిన అనకాపల్లి జిల్లా టీడీపీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు

విశాలాంధ్ర- నర్సీపట్నం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులుగా బత్తుల తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాశి నాయుడు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం వారు స్పీకర్ అయ్యన్నని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద్ వీరి తో పాటు ఉన్నారు.

శివ సేవలు అభినందనీయం

పీఎన్ఆర్ పేట క్రిస్మస్ కానుకుల పంపిణీలో ధర్మశ్రీ

విశాలాంధ్ర-ఎలమంచిలి రూరల్: మండలంలోని పద్మనాభరాజుపేట గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త వైసీపీ సీనియర్ నేత గొన్నాబత్తుల శివ గ్రామానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్ చార్జి కరణం ధర్మశ్రీ కొనయాడారు. వైసీపీ నాయకుడు శివ తన సొంత నిధులతో ప్రతీ ఏటా గ్రామంలో ఉన్న ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన సుమారు 140 మంది మహిళలకు చీరలు, నిత్యవర వస్తువులను సమాకూర్చి క్రిస్మస్ కానుకుల పేరుతో వితరణగా అందజేస్తూ తన సేవా భావాన్ని చాటుకుంటూ వస్తున్నారు. ఎప్పటిలాగే శివ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో ఉన్న దళిత కాలనీలో క్రిస్మస్ కానుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మశ్రీ ముఖ్య అతిథి హాజరయ్యారు. ముందుగా కాలనీలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ ప్రతీ ఏటా క్రిస్మస్ కానుకుల పేరుతో నిత్యవసర

వస్తువులు, చీరలు వితరణగా అందిస్తుండటం అభినందనీయమని, అంతేకాకుండా కొద్ది రోజుల క్రితం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై సర్జరీ జరిగి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కూడా శివ సేవ చేయడంలో వెనకడుగు వేయకుండా తన ఇబ్బందులను సైతం పట్టించుకోకుండా తన ప్రజలపై ఉన్న ప్రేమతో ఎప్పటిలాగే క్రిస్మస్ కానుకలు ఇవ్వటం చూస్తుంటే అతనికి సామాజిక సేవ పట్ల ఎంత ప్రేమ ఉందో స్పష్టంగా అర్థమవుతుందని కొనయాడారు. అనంతరం ధర్మశ్రీ శివ తనయుడు బాలుతో కలిసి పలువురుకి క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. అంతకముందు కాలనీకి విచ్చేసిన ధర్మశ్రీను కాలనీ వాసులు పువ్వులు జల్లుతూ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు బొద్దపు ఎర్రయ్యదొర, కె త్రినాథ్, సర్పంచ్ ఎం సత్యనారాయణ, ఎంపీటీసీ వి రామ్ గణేశ్, మాజీ సర్పంచ్ మొగ్గ గోవిందరావు, వైసీపీ నాయకులు జెర్రిపోతుల తిరుబాబు, అడపా అప్పలనాయుడు వై వాసు, వి అనిల్ కుమార్, ఆర్తమూరి విజయ్ కుమార్, నక్కన అయ్యప్పస్వామి, మొగిలి పార్వతి, మొగ్గ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎం.అలమండ గ్రామ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర-దేవరాపల్లి: మండలంలోని ఎం. అలమండ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధిలో నడిపిస్తానని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. గ్రామ ప్రధాన రహదారి గత కొన్నేళ్లుగా అధ్వానంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే బండారు వేచలం-వారాడ రూ.3 కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఈ రహదారి నిర్మాణ పనులకు ఆదివారం గ్రామంలో శంకుస్థాపన నిర్వహించారు. దీంతోపాటు గ్రామ శివారు ఎర్రవానిపాలెంలో జలజీవన్ మిషన్ ద్వారా 25 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం పాత సినిమా హాల్ వద్ద మాజీ జెడ్పిటిసి, రైవాడ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రుడు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో జరుగుతున్న

అభివృద్ధి పనులకు పార్టీలకతీతంగా ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామంలో ఉన్న కోనేరును పరిశుభ్రంగా తీర్చిదిద్ది స్థానికులకు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. మిల్లర్లు రైతు నుంచి కొనుగోలు చేసిన ధాన్యం తగ్గించి మోసగించవద్దని, అలా చేస్తే సహించబోమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోతల పాత్రునాయుడు, అచ్చియ్యమ్మ దంపతులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, కూటమి నాయకులు గొర్లె సన్యాసినాయుడు, గొర్లె గోవింద, శరఖాన సూర్యనారాయణ, రెడ్డి బలరాం, ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు, సోమిరెడ్డి గోవింద, చల్ల నానాజీ, గుల్లిపల్లి మురళి, కాళ్ల ప్రసాద్ పాల్గొన్నారు.

రావికమతం మండలంలో విజయవంతమైన పల్స్‌పోలియో...

విశాలాంధ్ర-రావికమతం : మండలం లో కొత్తకోట, రావికమతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పల్స్ పోలి యో కార్యక్రమం విజయవంతం అయ్యింది. కొత్తకోట వైద్యాధికారి సురేఖ,రావికమ తం వైద్యాధికారి శ్రీనివాస్ సారధ్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యిందని తెలిపారు. కొత్తకోట పి హెచ్ పరిధిలో సుమారు 1938 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి వంద శాతం పూర్తి చేసారు. అలాగే రావికమతం పి హెచ్ సి పరిధిలో సుమారు 3471 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 3641 మంది కీ పోలియో చుక్కలు వేసి 95 శాతం పూర్తి చేసారు. 31 పోలియో కేంద్రాలతో పాటు మరో ఒక మొబైల్ ట్రాన్సట్ బస్ స్టాఫ్ లో పూర్తి చేసారు. కొత్తకోట పరిధి లో 31 పోలియో కేంద్రం తో పాటు మరో మొబైల్ ట్రాన్సిట్ బస్ స్టాప్ లోను మొత్తం 33 బూతులు ఏర్పాటు చేసారు. సోమవారం మరో మారు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తామని ఆరోగ్య విస్తరణ అధికారి రామారావు పలువురు ఆరోగ్య వైద్య అంగన్వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

86 శాతం పల్స్ పోలియో

విశాలాంధ్ర-పాయకరావుపేట : పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 86 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, తోట నగేష్, గూటూరు శ్రీనివాసరావు, ఆచంట దొర, వైద్యాధికారి సుభాష్, ఆరోగ్య సిబ్బంది నెహ్రూ, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

సేవా ధృవతార "వైద్య విద్వాన్" పెరిచెర్ల సింహాచలం రాజు నిర్యాణం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం గ్రామంలో మట్టిలో పుట్టి, అదే గడ్డపై లక్షలాది మందికి సేవలందించి, 99 ఏళ్ల పరిపూర్ణజీవితాన్ని గడిపిన మహనీయులు, వైద్య విద్వాన్ శ్రీ పెరిచెర్ల సింహాచలం రాజు నేడు శివైక్యం చెందారు. ఒక శతాబ్దపు కాలానికి సాక్షిగా నిలిచిన ఆయన ప్రస్థానం అద్వితీయం,

ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-యలమంచిలి : అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలంలోని జరిగిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో మాజీ ఎంపీపీ ఎస్ ఇ సి మెంబర్ బోదేపు గోవింద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు లో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ , మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు , బొద్దపు ఎర్రయ్య దొర , బెజవాడ నాగేశ్వరరావు, ఆరేపు త్రినాథ్ గుప్తా, కొల్లి త్రినాథ్ మర్రి రాజు బీసీ సెల్ అధ్యక్షుడు త్రినాథ్ సేనాపతి, సేనాపతి సంధ్య రాము దాసరి కుమార్ డాక్టర్ త్రినాథ్, దూది నరసింహమూర్తి,మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని మొదటగా మెగా బ్లడ్ బ్యాంక్ నిర్వహించే రక్తదానం కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమం, అనంతరం కేక్ కటింగ్ చేశారు, అనంతరంవృద్ధులు, మహిళలు, మరియు అనాధలకు, మహిళలకు, పేదవాళ్ళకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు, కార్యకర్తలు ఎలమంచిలి నియోజకవర్గంలో ఉన్న అభిమానులు ఎలమంచిలి నియోజకవర్గంలో ఉన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువ పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

విశాలాంధ్ర-సబ్బవరం: యువ పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలనిజాగృతి ఎం డి కందర్ప సుజాత పిలుపునిచ్చారు.మండలంలోని స్థానిక స్థానిక జాగృతి స్వఛరేద సంస్థలో యంగ్ ఎంటర్ పెన్యూర్స్ సమ్మిట్ 2025- 26 ను సైడా జోనల్ డైరెక్టర్ ఎం. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాగృతి మేనేజింగ్ డైరెక్టర్ కందర్ప సుజాత, గీతా శ్రీకాంత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వై.గీత శ్రీకాంత్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పరిశ్రమలకు యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమానికి పలు జిల్లాల నుండి వివిధ రంగాలకు చెందిన 130 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి వాణిజ్య వ్యాపారాల మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. అలాగే వ్యాపార ఆలోచనలు విలువైన వ్యాపార పరిశ్రమల స్థాపనలో రాణించిన 20 మంది వ్యాపారవేత్తలను ఎంపిక చేసి వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేసినట్లు తెలిపారు. సైడా జోనల్ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు వారిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జాగృతి సీఈవో కే ఎల్ ఎన్ మౌక్తిక, ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ శిరీష రాణి, సోషల్ ఎంటర్టైనరు బి. నరేష్, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ వెంకట సీత బాబు, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ జె.శ్రీకాంత్,ఎం. సరస్వతి, జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-వి.మాడుగుల: మాడుగుల జిల్లా పరిషత్ బాలుకున్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. మండలంలోని పది పాఠశాలల నుంచి విద్యార్థులు 50కి పైగా ప్రయోగాలను ప్రదర్శించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనను తిలకించారు. ఉత్తమ ప్రయోగాలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, హెచ్ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

వజ్రగడ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

విశాలాంధ్ర-మాకవరపాలెం : మాకవరపాలెం మండలం వజ్రగడ గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వజ్రగడ ప్రీమియర్ లీగ్ (విపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వం కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో నిర్వహించే ఈ కార్యక్రమాల ద్వారా యువకుల మధ్య ఐక్యత పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తమరాన గోవింద్, తమరాన అప్పలనాయుడు, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు వంటకుల మధు మల్లేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుడివాడ లచ్చాపాత్రుడు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు లగుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అయితే ఇటీవలే ఈ టోర్నీ ఆవిష్కరణను స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా నిర్వహించిన సంగతి తెలిసిందే.

పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ జగన్మోహన్ రెడ్డి

పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

విశాలాంధ్ర-సబ్బవరం: పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ అన్నారు. మండలంలోని స్థానిక మూడు రోడ్ల కూడలిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు కర్రి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు కేక్ కట్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధితో వైఎస్ ప్రజల మనసులో చిరస్మరణీయంగా నిలిచిపోయారని, జగన్ కూడా తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పాలన చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్, వైఎస్ఆర్ సీపీ నేతలు కోటాన రాము, బోకం రామనాయుడు, పాలిశెట్టి సురేష్ రాజు, వనం అచ్చంనాయుడు, చొప్ప నాగరాజు, సబ్బవరపు నారాయణమూర్తి, సబ్బవరపు ముత్యాల నాయుడు, దెడ్డం ప్రసాద్ రావు, ఐడి బాబు,బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, మల్లా బాలాజీ, వైఎస్ఆర్సిపి సర్పంచులు, ఎంపీటీసీలు, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: యలమంచిలి రూరల్ పరిధిలో ఎంపీపీ రాజాన సూర్య చంద్ర శేషగిరిరావు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పురుషోత్తపురం గ్రామం అంగన్వాడి కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎలమంచిలి మండలం ఎంపీపీ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వేణు అమ్మ ఆశ వర్కర్ అలాగే పిల్లలు తల్లులు గ్రామ పెద్దలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది పిల్లల తల్లి తండ్రులను ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ పోలియో చుక్కల వల్ల కలిగే మంచి చెడుల గురించి వివరించారు ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు క్రమం తప్పకుండా వేయించాలని తెలిపారు పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాలని తెలిపారు.

పెందుర్తి నియోజకవర్గం యాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - సబ్బవరం: మండలం లోని స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో అనకాపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు భరిణికాన సాయినాధరావు (బాబురావు) ఆధ్వర్యంలో పెందుర్తి నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు ఉప్పిలి కనకరాజు అధ్యక్షతన ఆదివారం నియోజకవర్గ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఈ ఎన్నికలో రెండవసారి అధ్యక్షునిగా పెందుర్తి జడ్పిటిసి సభ్యులు ఉప్పిలి కనకరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సబ్బవరం చెందిన పల్లా కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ ల గా ఉమ్మి వెంకట్రావు, గొలగాని సత్యనారాయణ,కార్యదర్శులుగా నమ్మి నరసింగరావు, నంబరు రమణల కోశాధికారిగా కాగిత ఈశ్వరరావు అధికార ప్రతినిధిగా పల్లా సత్యనారాయణ ప్రచార కార్యదర్శిగా మొల్లి సత్తిబాబు నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పెద్దలు, పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ అయిత సింహాచలం, 88వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి ముత్యాలు, మూడు మండలాల అధ్యక్షులు కోన సోమేశ్వరరావు, చందక చలపతి,బంధం వెంకటరమణ, యాదవ్ సంగం నాయకులు పల్ల తాతారావు, కోరాడ శ్రీనివాసరావు,పల్లా సన్యాసిరావు,నియోజకవర్గంలో ఉన్నటువంటి సర్పంచులు, ఎంపిటిసిలు, యాదవ పెద్ద లందరూ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-రాంబిల్లి : ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిసాము.. చదువుల చెట్టు నీడలో అంటూ రాంబిల్లి మండలం కోకోనట్ రిసార్ట్‌లో హరిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల1992 - 1993 10వ తరగతి బ్యాచ్ కు చెందిన 100 మంది పూర్వవిద్యార్థులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. దేశ, విదేశాలలో స్థిరపడిన వారంతా ఒకేచోటకు చేరుకొని అప్యాయంగా పలకరించుకున్నారు. తామంతా చదువుకున్న రోజులలో గుర్తులను జ్ఞప్తికి తెచ్చుకున్నారు చిన్ననాటి రోజులను గుర్తు చేసుకొని ఆద్యంతం ఆనందంతో గడిపారు కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని నిక్‌నేమ్‌లతో పిలుచుకున్నారు. తీపి జ్ఞాపకలను గుర్తు చేసుకొంటూ యోగాలను గురించి వివరించుకున్నారు.

ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి : ఎంపీటీసీ బైలిపూడి

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని ఆదిరెడ్డి పాలెం గ్రామం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో సబ్బవరం -2 ఎంపీటీసీ బయలపూడి దేముడు బాబు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోటన అప్పారావు,వార్డ్ మెంబ్ గొర్లి కనకం ,కోటన సన్యాసిరావు ,కోటన కోటేశ్వరరావు గారు,కామిరెడ్డి ముత్యాల నాయుడు , వైద్య సిబ్బంధి.అంగన్‌వాడి టీచర్ పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో సన్వీరా చెలగాటం

టీఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండబాబు

విశాలాంధ్ర-అచ్యుతాపురం: సన్వీరా పరిశ్రమ యాజమాన్యం నిబంధనలు పాటించకుండా టన్నులు కొద్ది ప్లాస్టిక్ వ్యర్థాలను కంపెనీ బయట రోడ్ పై బహిరంగంగా తగలబడుతున్నారని టిఎన్ టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నమళ్ళ కొండబాబు ఆరోపించారు . ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సన్విర ఇండస్ట్రీస్ కంపెనీ టన్నులు కొద్ది ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగంగా తగలబెట్టడంతో విడుదలవుతున్న వాయు కాలుష్యంతో కంపెనీకి అతి సమీపంలో ఉన్న పూడిమడక గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రతిరోజు ప్లాస్టిక్ వ్యర్థాలు తగలబెడుతున్నారని దీనిపై ఆయన ప్రశ్నించగా, ఇక్కడే కాలుస్తాం సమాధానం చెప్పవలసిన అవసరం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. ఒకవైపు వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ , మరోవైపు ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబడుతూ తీవ్ర కాలుష్యాన్ని వెదజల్లుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు .

విద్యార్థుల్లో ఒత్తిడిని జయించేందుకు ధ్యానమే శరణ్యం

పాఠశాలల్లో ధ్యాన తరగతుల ఏర్పాటుకు కృషి చేస్తా: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర-నర్సీపట్నం : ప్రస్తుత యాంత్రిక జీవనంలో ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు ప్రతి ఒక్కరూ తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, దీనిని జయించడానికి ధ్యానం ఒక్కటే సరైన మార్గమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఆదివారం నర్సీపట్నంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 'హార్ట్‌ఫుల్‌నెస్' సంస్థ ఆధ్వర్యంలో గౌరవ స్పీకర్ గారు నిర్వహించిన 'ప్రపంచ ధ్యాన దినోత్సవం' సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు, గృహిణుల నుండి ఉద్యోగస్తుల వరకు అందరూ ఏదో ఒక ఒత్తిడితో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒత్తిడి కారణంగా అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. మన భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా, ధ్యానం నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయని, ప్రధాని మోదీ గారు యోగాను ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తుచేశారు. పిల్లలపై తల్లిదండ్రులు తమ ఆశలను బలవంతంగా రుద్దవద్దని స్పీకర్ హితవు పలికారు. పిల్లలకు ఏ రంగంలో ఆసక్తి ఉందో గమనించి, వారిని ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. "ఇంజనీర్ కావాలా, డాక్టర్ కావాలా అని ఒత్తిడి చేయకండి.. వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించండి" అని కోరారు. విద్యార్థులు రోజుకు కనీసం 15 నిమిషాలు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని తెలిపారు. నియోజకవర్గంలోని పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి, విద్యార్థులకు నిపుణుల ద్వారా ధ్యాన తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మనసులో మార్పు వస్తే సమాజంలో మార్పు వస్తుందని, తద్వారా ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని అన్నారు. ?ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రీజినల్ ఫెసిలిటేటర్ గోపాల్ మాచాని ధ్యానం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి , జడ్పిటిసి రమణమ్మ , ఇతర కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అధిక సంఖ్యలో విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.